ఉచిత వైద్య పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ,ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పాకాల : మండలంలోని దామల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్ష కేంద్రాన్ని గురువారం ప్రభుత్వవిప్, చంద్రగిరి శాసనసభ్యులు చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ కె . వెంకటరమణ లు గురువారం ఉదయం పరిశీలించారు. వైద్య పరీక్షల నిర్వహణ తీరు ను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. వైద్య పరీక్షలపై రోజువారిగా అధికారులు సమీక్షించుకుని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకో వాల న్నారు. వేసవి దృష్ట్యా తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వైద్య శిబిరంలో అందిస్తున్న అల్పాహారాన్ని స్వయంగారుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుడా విసి హరికృష్ణ, కార్యదర్శి లక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు , డివిజనల్ పిఓ రూపా రాణి, ఎంపీడీవో రమేష్ బాబు , తహసిల్దార్ భాగ్యలక్ష్మి , జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఎంపీపీ లోకనాథం, సర్పంచ్ సునీత, వైస్ ఎంపీపీ నాగూర్ బి రహీం, ఎంపీటీసీ గౌతమి వివిధ శాఖల అధికారులు, ప్రివియా సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ ఆధ్వర్యంలో దళిత సత్రం కోసం నిరసన

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం కాణిపాకం దేవస్థానం గతంలో ఈవోగా పనిచేసిన రిటైర్డ్ ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ కేశవులు ఆధ్వర్యంలో దళితులకు కాణిపాకం దేవస్థానం వద్ద దళితులకు సత్రం కోసం ఉభయ దారుల గ్రామాలు మరియు ఐరాల మండల మరియు చిత్తూరు జిల్లా నాయకులు మరియు కళాకారులు తో నిరసన తెలిపారు. మొదట కాణిపాకం లోని కళ్యాణమండపం నందు 500 మంది తో సమావేశం జరిపి అక్కడ నుంచి నిరసన ర్యాలీగా కాణిపాకం దేవస్థానం ఈ. ఓ. ఆఫీస్ వరకు వెళ్లి వినతి పత్రం ని ఈఓ వేంకటేశు కు అందచేసి దళిత సత్రం కొరకు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు. జలంధర్, రఘు, సత్యనారాయణ ,సుబ్బయ్య మునుస్వామి, అవార్డ్ రవి జయరామయ్య, గుణ, మునిరాజా,దనంజయరావు,పాకాల ఆనందయ్య,వెంకటస్వామి, , సుబ్రహ్మణ్యం, గణపతి, మరియు 14 గ్రామాల ఉబయదారులు,దళిత కమిటీ సభ్యులు తరితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఐరాల : చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుబాల ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ నందు పనిచేయు చున్న గ్రేడ్-1,గ్రేడ్-2,గ్రేడ్-3 గ్రంధాలధికారులకు , ఇంచార్జ్ లైబ్రరీయన్ కు, అవుట్ సోర్సింగ్ లో పనిచేయు వారికి, ఇంచార్జి గ్రంథాలయ ఉద్యోగులకు తెలియజేయడం మే 8 నుండి ప్రారంభం అయ్యే సమ్మర్ క్యాంప్ కు మీ సమీపంలో ఉన్న పాఠశాలలకు వెళ్లి అక్కడ వున్న మండల విద్యాశాఖ అధికారి మరియు హెడ్మాస్టర్,టీచర్స్ తో మాట్లాడి సమ్మర్ క్యాంపు కు పిల్లలు హాజరయ్యే విధంగా చూడాలని కోరుతూ సమ్మర్ క్యాంప్ కు రిసోర్స్ పర్సన్ గా టీచర్ల హాజరు అగునట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.పాఠశాలలకు మే 1 నుండి వేసవి శెలవులు కావున వెంటనే స్కూల్స్ కు వెళ్లి సమ్మర్ క్యాంప్ కు వచ్చు విద్యార్థినీ విద్యార్థుల పేర్లు ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చైర్మన్ ఆదేశాల మేరకు ఐరాల మండల లైబ్రేరియన్ సుజాత మొదట ఐరాల మండలం ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి ని మరియు ఎంపీపీ స్కూల్ ఐరాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆదేశాలు తెలియజేసి ఎంఈఓ అనుమతితో మండలంలోని పాఠశాలలు వెళ్లి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సమ్మర్ క్యాంపులు గురించి వివరించి అందరూ పిల్లలు సమ్మర్ క్యాంపుకు హాజరయ్యేలా చూడాలని తెలియజేశారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- ఎంఈఓ కె. వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం ఎం. పి. యు. పి. స్కూల్ ఎర్రేపల్లి నందు సంవత్సర వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయురాలు సత్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి మరియు ఎంపీటీసీ పి. ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం ఎంఈఓ పాఠశాలలోని రికార్డులను, విద్యార్థుల పాఠ్యపుస్తకాలపై సామర్థ్యాన్ని పరిశీలించారు.

సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర పెద్దపంజాణి : పెద్దపంజాణి మండలం లోని అమ్మరాజుపల్లి పంచాయతీ సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా నూతన సచివాలయ భవనాన్ని జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు కలిసి ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండలం ఎంపీపీ ఎన్ రెడ్డప్ప జడ్పిటిసి సుష్మబాగారెడ్డి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ బాగా రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ పృథ్వీ నాథ్ సి డి సి చైర్మన్ ఓబుల్ రెడ్డి మాజీ సి డి సి చైర్మన్ శంకరప్ప తమ్మి రెడ్డి రాజారెడ్డి అమరాజు పల్లి సర్పంచ్ స్వర్ణలతమ్మ సురేష్ హరినాథ్ మండల సిబ్బంది తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ మండల వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆదార్ నమోదు శిభిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర - పెద్దపంజాణి : 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల ఆదార్ నమోదు కోసం పెద్దపంజాణి మండలంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసిన మండల పరిషత్ అభివృద్ధి అదికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ కృషి ఫలించింది. మండలంలో ఆదార్ నమోదు కాని 5 సంవ త్సరాల లోపు చిన్నారులు చాలామందున్నారని గుర్తించిన ఎంపిడిఓ వారి కోసం ప్రత్యేక ఆదార్ నమోదు శిభిరం ఏర్పాటు చేయాలనుకున్నారు. ముఖ్యంగా పెద్దపంజాణి గ్రామంలో ముస్లింలు అదికంగా ఉన్న బద్రాచలం ఆవాసంలో అదిక శాతం చిన్నారుల ఆదార్ నమోదు కాలేదని గుర్తించారు. పంచాయతీ రాజ్, వైద్య, మాతృ శిశు సంక్షేమ శాఖలను సమన్వయం చేసి పెద్దపంజాణి గ్రామ పంచాయతీ పరిదిలో 03 ఆదార్ శిభిరాలను ఏర్పాటు చేయించి ఆదార్ నమోదు సిబ్బందితో చిన్నారుల వివరాలు ఆదార్ పోర్టల్ లో నిక్షిప్తం చేయించారు. బుదవారం ఉదయం నుంచి ఆదార్ నమోదు జరుగుతుందని గ్రామం లో సచివాలయం సిబ్బందితో ముందస్తు సమాచారం ఇవ్వడంతో తల్లులందరు తమ పిల్లలతో ప్రత్యేక ఆదార్ శిభిరాల దగ్గిర సందడి చేసారు. చిన్నారుల ఆదార్ నమోదు కోసం ప్రత్యేక ఆదార్ శిభిరం జిల్లాలో మొదటి సారిగా పెద్దపంజాణి మండలం ఏర్పాటు చేయగా, ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ చొరవతో శిభిరం ఏర్పాటు విజయవంతం కావడం పట్ల పలువురు ప్రసంసలు అందుకున్నారు.

ఇంటర్ లో 'రాయలసీమ' విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ఎస్.రమ్య 985, కె.పుష్పాంజలి 980, బైపీసీ విభాగంలో వి.వందన 972, మైథిలి 964,కె.తులసి 952 మార్కులు సాధించారు. ఇక సీఈసీ విభాగంలో జె.జయశ్రీ 966, ఈ.రాజేశ్వరి 947 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలోఎన్.హరి 455, సీఏ గోమతి 453, ఏఆర్ అన్వర్ 450 మార్కులు సాధించారు. ఇక సీఈసీలో ఆర్.కీర్తన 479, సి.అజయ్ కుమార్ 474, సి.తేజ 470 మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను కళాశాల నిర్వాహకులు, తల్లిదండ్రులు అబినందించారు.

రెవిన్యూ సంబంధించిన పనులలో అనవసరంగా జోక్యం చేసుకొంటున్నవారిపై పరువు నష్టం దావా వేస్తాం

విశాలాంధ్ర-చిల్లకూరు: తమ్మినపట్నం గ్రామంలోని సర్వే నంబర్ 327/3-1లో 24 ఎకరాల భూమి కాల్తిరెడ్డి సుబ్రమణ్యం రెండు దఫాలుగా కొనుగోలు చేసినట్టు, అదే సర్వే నంబరులో 4 ఎకరాలభూమి తన భార్య కాల్తిరెడ్డి లక్ష్మీ సింహాద్రి ప్రకాశం శెట్టి వద్ద కొనుగోలు చేయడం జరిగిందని కాల్తిరెడ్డి సుబ్రమణ్యం గురువారం తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. 2019లో సుబ్రమణ్యం, లక్ష్మీ లపై 1- అడంగల్ చేయమని న్యాయస్థానం వద్ద నుండి ఆదేశాలు వెలువడటంతో , 1- అడంగల్ తహాశీల్దార్ చేయడం జరిగిందని తెలిపారు. మొగిలిగుంట రవి అనే వ్యక్తి ది తమ్మినపట్నం గ్రామం కాదని , కనీసం ఒక సెంటు భూమి అక్కడ లేదని, ఇతని అనవసర జోక్యంతో, ఇక్కడ సమస్యలు వస్తున్నాయని , ఇతను చేస్తున్న పనుల వలన తాను ఇబ్బందులు పడాల్సి వస్తోంది అని ఇతని పై న్యాయస్థానంలో పరువునష్టం దావా వేసేందుకు సిద్దపడటం జరిగింది అని పేర్కొన్నారు. సబ్-డివిజన్ చేసిన సర్వేయర్ ఎలాంటి తప్పు చేయలేదన్నారు. నిజానిజాలు తెలియకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నవారికి నిజాలు తెలియచేయడం తన వంతు భాద్యత గా విలేఖరుల ద్వారా ఈ విషయాలు తెలియ పరుస్తున్నట్టు వెల్లడించారు.

అసంక్రమిత వ్యాధుల సర్వే పక్కాగా గడువులోపు పూర్తి చేయాలి

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టండి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల, గర్భిణీ స్త్రీల ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అధికారులు శ్రద్ధ చూపాలని , సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ధ్యేయంగా పనిచేయాలని, స్పందన గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో అర్థవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో పాఠశాల విద్య ,మహిళా శిశు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, స్పందన అంశాలపై సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. సి ఎస్ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. 0-5 సంవత్సరాల చిన్నపిల్లల ఆధార్ నమోదును వేగవంతం చేయాలని, డుప్లికేట్ ఆధార్ నమోదు లేకుండా చూడాలని, ఆధార్ అప్డేషన్ నిబంధనల మేరకు జరిగేలా ఉండాలని సూచించారు. అంగన్వాడీ వర్కర్స్, ఏ ఎన్ ఎం వారు నిర్వహిస్తున్న బెనిఫిషరీ ఔట్ రీచ్ సర్వే లో అనీమియా తో బాధ పడుతున్న 0-5 సం. ల పిల్లలు, కౌమార దశలో అమ్మాయిలు 10-19 సం. వారు, 15-49 సం. ల గర్భిణీలు, స్టంటేడ్ పిల్లలు, ఎదుగుదల లోపంతో బాధపడుతున్న పిల్లల ను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమాచారంలో తేడా లేకుండా ఒకే సమాచార వ్యవస్థ ఏర్పడేలా సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. రోజువారీగా పురోగతి ఉండాలని, ప్రతి సోమవారం పురోగతిపై ఫోటోగ్రాఫ్ లు పంపాలని అన్నారు. స్పందనలో అందిన అర్జీలు సకాలంలో అర్థవంతంగా పరిష్కరించాలని బియాండ్ ఎస్ ఎల్ ఎ వెళ్లరాదని అన్నారు. ఒక్క అర్జీ కూడా అర్థవంత పరిష్కారం జరగలేదని తిరిగి స్పందనలో రీ ఓపెన్ కారాదని సూచించారు. ఈ సమీక్షలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డి ఇ ఓ శేఖర్, పిడి ఐ సి డి ఎస్ జయలక్ష్మి, బి. సి. సంక్షేమ అధికారి భాస్కర్ రెడ్డి, జి ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డనేటర్ జగదీష్, జిల్లా సామాజిక ప్రవర్తనా మార్పు కో ఆర్డినేటర్ కిషోర్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల హవా

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఇంటర్మీడియట్ 2002-23 విద్యాసంవత్సర పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు విజయ ఢంకా మ్రోగించారు అని ఆ కళాశాల చైర్మన్ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జూనియర్,సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. రాయలసీమలోనే ప్రతిష్టాత్మకంగా తిరుపతి జిల్లా ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక సంస్థ ఎస్ఆర్ డిఫెన్స్ అకాడయే అని సగర్వంగా తెలిపారు. విద్యార్థులు కు అద్వితీయ మైన భవిష్యత్తు నెరవేరాలంటే మా ఎస్ ఆర్ డిఫెన్స్ అకాడమీలో చేరాలని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఆర్ డిఫెన్స్ విద్యా శిక్షణలో మంచి గుర్తింపు పొందిన సంస్థ అని, ఇంటర్మీడియెట్ అర్హతతోనే ఆర్మీ,నేవీ,ఎయిర్‌ఫోర్స్‌ల్లో చేరాలని కలలు కనే యువతకు శిక్షణ ఇచ్చి, తీర్చిదిద్దుతోంది అని అన్నారు.ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్ రాజేశ్వర్ రెడ్డి 475 మార్కులకు 462 మార్కులు, సిహెచ్ ఉదయ్ కిరణ్ 475 మార్కులకు గాను 401 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీలో షేక్ హీరాలాల్ 1000 మార్కులకు గాను 978 మార్కులు, సి హరి 1000 మార్కులకు గాను 975 మార్కులు,వి. కౌశిక్ 1000 మార్కులకు గాను 955 మార్కులు, కె ప్రశాంత్ 1000 మార్కులకు గాను 925 మార్కులు,వి వెంకటేష్ 1000 మార్కులకు గాను 919 మార్కులు సాధించినట్లు ఆ కళాశాల చైర్మన్ శంకర్ రెడ్డి తెలిపారు.అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆ కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు మరియు అధ్యాపక బృందం మల్లికార్జున,జనార్ధన్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

విభిన్న ప్రతిభా వంతులపై ఎలాంటి వివక్ష చూపరాదు: జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర - తిరుపతి : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశము జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన కమిటీ సభ్యులతో నేటి గురువారం జరిగింది.జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డిఆర్ఓ జిల్లా స్థాయి కమిటి విధులను వివరించారు. ముఖ్యముగా వైకల్యము గల వ్యక్తులు ఎటువంటి వివక్షతకు గురికాకుండా, వారి హక్కులను పొందే విదముగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం లోను మరియు పాఠశాలల్లో వివక్షత రహితమైన పరిసరాలు కల్పించుటకు కృషి చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలలోను విభిన్న ప్రతిభా వంతులకు 4 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని ఆదేశించారు. అంతే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలలోను 5 శాతం నిధులను విభిన్న ప్రతిభావంతుల పునరావాసం కొరకు కేటాయించవలసిందిగా తెలిపారు.ఈ సమావేశములో సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ శ్రీనివాస్ మరియు జిల్లా అధికారులు, సూపరింటెండెంట్ వినోద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సి.యువరాజులు నాయుడు, రాష్ట్రీయ సేవ సమితి బాలకృష్ణ మూర్తి, పాస్ శివయ్య, నెహ్రూ యువజన సేవ సంఘం మరియు విభిన్న ప్రతిభావంతుల సంఘాల ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, తులసిరాం, రమేష్. మనోజ్ రుకేష్, పద్మజ, విజయశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా హాస్టల్ డే దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : ఎస్వి వైద్య కళాశాల ఘనంగా హాస్టల్ డే దినోత్సవం ఎస్ వి వైద్య కళాశాలలో హాస్టల్ డే దినోత్సవం ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారి యొక్క వైద్య విద్య చదువుకున్న రోజుల్లో హాస్టల్ గురించి వైద్య విద్యార్థులకు వారి యొక్క మరపురాని రోజులు గుర్తుకొస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. వైద్య విద్యార్థులు భారతదేశంలోని నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి మెరుగైన వైద్య విద్య నేర్చుకొని సంఘంలో గొప్ప డాక్టర్లుగా మెలగడం ఈ కళాశాలకు మంచి పేరు తీసుకురావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ కళాశాలకు నన్ను ముఖ్యఅతిథిగా పిలిచి నా యొక్క చదువుకున్న రోజులు గుర్తు చేసినందుకు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నానని తెలిపారు . ఈ వైద్య కళాశాల నా పుట్టినిల్లు కనుక దీనికి నేనెంతయిన రుణపడి ఉంటాను సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, రుయా హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు (అడ్మినిస్ట్రేషన్) ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర దేవి(అకాడమిక్) , డాక్టర్ మాధవి లత, డాక్టర్ రాధా, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామ్మోహన్, వైద్య విద్యార్థులు మరియు పి .ఆర్. ఓ .వీర కిరణ్ పాల్గొన్నారు.

కల్యాణమండపం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ

విశాలాంధ్ర - సత్యవేడు : సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో నిర్మించనున్న కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా టిటిడి చైర్మన్ వైవి. సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం సభాధ్యక్షత వహించారు. సభను ఉద్దేశించి గురుమూర్తి మాట్లాడుతూ వెనుకబడిన నియోజకవర్గం అయిన సత్యవేడు పట్టణంలో ఈ కళ్యాణ మండపం నిర్మించడం హర్షనీయమని అందుకు కారకులైన టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి గారికి సభా ముఖంగా తన ధన్యవాదములు తెలియజేసారు. ఈ కల్యాణ మండపం నిర్మించడం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఆలాగే బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గారికి మనం ఎప్పుడూ అండగా ఉండాలని మరలా ముఖ్యమంత్రి చేసుకొనే విధంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గారి ఆశీస్సులతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించేందుకు అనుమతులు తీసుకుచ్చామని త్వరలో స్థల పరిశీలన చేయనున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలోనే తరువాత ప్రసంగించిన డిప్యూటీ సీఎం, టీటీడీ చైర్మన్లు ఇరువురు ఈఎస్ఐ హాస్పిటల్ తెచ్చేందుకు కృషి చేసిన ఎంపీ గురుమూర్తిని కొనియాడారు.

ప్లాస్టిక్ కవర్లు వద్దు-గుడ్డ సంచులే ముద్దు

విశాలాంధ్ర - నాయుడుపేట: ప్రభుత్వ డిగ్రీకళాశాల నందు గురువారం ప్లాస్టిక్ కవర్లు వినియోగం వల్లకలిగే దుష్పరిణామాలు, పర్యావరణానికి ఎంత హానికరం అన్నవిషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా . ఈకార్యక్రమం లో అతిధి గా పట్టణ మునిసిపల్ కమిషర్ శ్రీనివాస రావు తన ప్రసంగంలో విద్యార్థులు బాగా కష్టపడి చదివి తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ కవర్లు స్థానం లో గుడ్డ సంచులు వినియోగించి , కాలుష్య నివారణ కోసం బాధ్యత గా తీసుకోవాలని కోరారు. ప్రముఖ వ్యాపారవేత్త , సేవానిరతి కల్గిన పెసల జయరాజగోపాల్ దాతృత్వంతో విద్యార్థులకు, అధ్యాపకులు ఇతర సిబ్బందికి గుడ్డసంచులు అందచేశారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులు ప్లాస్టిక్ కవర్లు వద్దు- గుడ్డ సంచులే ముద్దు అన్న నినాదాలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసుదనవర్మ ఇతర అధ్యాపకులు,విద్యార్థులు,రోటరీక్లబ్ కు చెందిన రామచంద్రారెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.

మదర్ థెరిసా విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

విశాలాంధ్ర - గంగవరం:మండలంలోని మదర్ థెరిసా జూనియర్ కళాసాల ఇంటర్ విద్యార్థులు రాష్ట్రాస్తాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులనుకరెస్పాండంట్ రవీంద్రబాబు అభినందనలు తెలియజేశారు.గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో మునినారాయణ విద్యార్థులు టాప్

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : మండలంలోని శ్రీ ముని నారాయణ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యా ర్థులు ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగరేశారు. ఇంటర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థినీ బై పిసి గ్రూపుకు సంబంధించిన పి.ఎస్ విష్ణుప్రియా(బైరెడ్డిపల్లి) 1000 మార్కులుకు గాను977,సి ఇ సి గ్రూప్ కు చెందిన జి.చందన (శ్రీ రంగ రాజుపురం) 1000 మార్కులు కు గాను 946, ఎం పి సి గ్రూప్ కు చెందిన ఎస్.రిజవాన్(బైరెడ్డిపల్లి) 470 మార్కులకు గాను 457,టి .కమల (కమ్మనపల్లి)470 మార్కులకు గాను 451, విశ్వనాథ్ (కామినేపల్లి) 470 మార్కులు కు గాను 421 సాధించి మండల స్థాయిలోనే శ్రీ ముని నారాయణ కళాశాలనిలవడం పట్ల కళాశాల కరెస్పాండంట్ మహేష్ విద్యార్థుల కు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

ఇంటర్‌లో సుచిత్ర ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లెకు చెందిన టి.సుచిత్ర ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరచిబంది. గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన టి.సుచిత్ర బైపీసీ విభాగంలో 751 మార్కులు సాధించింది. ఈ బాలిక శ్రీకాళహస్తి పట్టణంలోని వంశీ జూనియర్ కళాశాలలో చదివింది. ఉత్తమ మార్కులు సాధించిన సుచిత్రను కళాశాల నిర్వాహకులు, తల్లిదండ్రులు అభినందించారు. కళాశాల అధ్యాపకుల ఉత్తమ బోధనతోనే తాను ఈ మార్కులు సాధించానని సుచిత్ర ఈ సందర్భంగా తెలిపింది.

ఇంటర్ ఫెయిల్ అవడంతో విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : ఇంటర్ లో ఫెయిల్ అవ్వడంతో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి లో గురువారం చోటుచేసుకుంది.స్థానిక కురవవీధికి చెందిన కృష్ణప్ప కుమారుడు బాబు పలమనేరు లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఓ సబ్జెక్ట్ లో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురైన బాబు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ది స్కూల్ విద్యార్థినికి ఐఎంఓలో గోల్డ్‌మెడల్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ (ఐఎంఓ) లో ద స్కూల్ విద్యార్థిని జనమాల గురు సాత్విక గోల్డ్‌మెడల్ సాధించింది. ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ (ఐఎంఓ) సెకెండ్ లెవల్‌లో శ్రీకాళహస్తి ది స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి జనమాల గురు సాత్విక గోల్డ్ మెడల్ సాదించింది. ఇంటర్నేషనల్ ర్యాంక్ 32, రీజనల్ ర్యాంక్ 31, జోనల్ ర్యాంక్ 28, సిటీ ర్యాంక్ 4, స్కూల్ ర్యాంక్ 4,లను విద్యార్థిని జనమాల గురు సాత్విక సాధించడం పట్ల ద స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిని అభినందించారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : మే 3వ తేదీన గూడూరుకు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న విషయం తెలిసిందే. మాజీ సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులు కసరత్తు చేస్తున్నారు. అందులో బాగంగా గూడూరు టీడీపీ కార్యాలయంలో గురువారం గూడూరు, చిల్లకూరు మండలాల నాయకు లతో మాజీ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు పర్యటన సక్సెస్ చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గూడూరు పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లురాజు, చిల్లకూరు మండల అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లు, నెలబల్లి భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, నిమ్మకాయల నర్సింహులు, అల్లీ హుస్సేన్, సద్దాం హుస్సేన్, గాయం రమణయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెల పురోగతికే పల్లెబాట

- వాకాడు సొసైటీ చైర్మన్ భక్తవత్సలరెడ్డి

విశాలాంధ్ర- వాకాడు : మండలంలోని ప్రతి పల్లెను పురోగతి వైపు నడిపించేందుకు పల్లెబాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వైసీపీ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ కొడవలూరు భక్తవత్సల రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని కాశీపురం పంచాయతీలో స్థానిక నేతలు రవిరెడ్డి, ఏనుగు సుధాకర్ నాయుడుల ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పల్లె సీమలు దేశానికి పట్టుకొమ్మలని,ఆ పల్లెల పురోగతికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,పంచాయతీ అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలను వినతల రూపంలో ప్రజలనుంచి స్వీకరించి తద్వారా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేసే దిశగా ప్రతి ఒక్క మండల స్థాయి అధికారులు భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా రాజకీయాల కతీతంగా అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించేదిగా మండల అధికార యంత్రాంగం పనిచేస్తుందన్నారు.30 ఏళ్లుగా జతకట్టిన ప్రస్తుత వైసీపీ జట్టు మండల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించిందన్నారు .ఇప్పుడు కూడా స్వలాభాపేక్ష లేకుండా, గత ప్రభు త్వంలోని జన్మభూమి కమిటీల వలే కాకుండా, మాపై నమ్మకంతో తమ జట్టు సభ్యులంతా కలసి పనిచేసే అవకాశం కల్పించిన ప్రజల అభిమానానికి విశ్వాసంగా ప్రతి పల్లెను అభివృద్ధి చేశామన్న ఆత్మసంతృప్తి, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి న్యాయం చేశామన్న తృప్తి కోసమే పాటుపడుతు న్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను అధికారులకు తెలియజేసి పల్లెబాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ వాకాటి నాగభూషణమ్మ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, వాకాడు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు దువ్వూరు భాస్కర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సారంగపాణి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయన్న ఇంట నేతల సందడి

విశాలాంధ్ర - నాయుడుపేట: తెలుగుదేశంపార్టీ నాయుడుపేట దశ దిశ నిర్ణయించగల సీనియర్ నాయకులు సిరసనంభేటీ విజయభాస్కర్ రెడ్డి తో ఆయన నివాసంనందు గురువారం తెలుగుదేశం పార్టీ అగ్రనాయకులు సమావేశమయ్యారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, కోవూరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే నెల నాలుగో తారీఖున మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగసభ నాయుడుపేటలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. చంద్రబాబునాయుడు కు ఎక్కడ ఆహ్వానం పలకాలి. అక్కడ నుంచి బహిరంగసభ వరకు రోడ్ షో, రూట్ మ్యాప్ ను ఆయనతో చర్చించారు. అన్నిమండలాల నాయకులను, కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలని ఆయనకు సూచించినట్టు తెలుస్తుంది.

పారదర్శకంగా పనులు చేస్తున్నాం: తాహాశీల్దారు అజ్మతుల్లాఖాన్

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు తాహాశీల్దారు కార్యలయంలో అత్యంత పారదర్శకంగా పనులు చేస్తున్నట్టు తాహాశీల్దారు అజ్మతుల్లాఖాన్ గురువారం ప్రకటించారు. తాను తాహాశీల్దారు గా భాద్యతలు తీసుకుని కేవలం 27 రోజులు అయ్యిందని , ఈ స్వల్ప సమయంలో పెండింగులో ఉన్న అర్జీల పరిష్కరించడం కోసం క్రుషి చేసినట్టు తెలిపారు. విధ్యార్ధులకు సంబంధించిన ధ్రువపత్రాలు 24 గంటల సమయం లో ఇస్తున్నామని తెలిపారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ లు త్వరగానే ఇస్తామన్నారు. ఇక పట్టాదారు పాసు పుస్తకాల పరిష్కారం కోసం నిర్దేశించిన 15 రోజుల సమయంలో నిర్ణయం వేగంగా తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. విఆర్వో వద్ద ఫైలు 5రోజులు , ఆర్ ఐ వద్ద రెండు రోజులు , తాను ఎంత తీరిక లేకుండా ఉన్నా రెండు రోజుల సమయం లో పరిష్కారం చూపుతున్నట్టు తెలిపారు. స్వల్ప లోటు పాట్లు వ్యవస్థలో సహజమని, తన ద్రుష్టి కి మీడియా వారు తీసుకుని వస్తే తక్షణమే స్పందించి సరిదిద్దుకొంటామన్నారు.

గుర్తుతెలియని యువకుడు కత్తి తో దాడి

గాయపడిన వెస్ట్ బెంగాల్ వాసి - రైల్వే ప్లాటుఫారం పై ఘటన

ప్లాటుఫారం పై సీసీ కెమెరాలు లేవు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ 1 వ నెంబర్ ప్లాటుఫారం చివరన బుధవారం రాత్రి మీరజ్ అనే వ్యక్తి పై గుర్తు తెలియని యువకుడు కత్తి తో దాడి చేసి గాయపరిచిన సంఘటన కలకలం రేపింది, వెస్ట్ బెంగాల్ కు చెందిన మీరజ్ స్థానికంగా టైలరింగ్ పని చేసుకుంటున్నాడు టికెట్ బుకింగ్ దగ్గరకు వెళ్లి వస్తున్న సమయం లో ప్లాటుఫారం చివర ఎర్ర బనియన్ ధరించి ఉన్న గుర్తుతెలియని యువకుడు కత్తి తో మీరజ్ పైన దాడి చేసి గాయపరిచి అక్కడ నుంచి పరారుకావడం జరిగింది,గాయపడిన మీరజ్ ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిర్చ చేయించారు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో రక్షణ కరువైందనేవిమర్శలు ఉన్నాయ్,ప్లాటుఫారం ల పైన ఎక్కడా సీసీ కెమెరాలు లేకపోవడం దుండగులకు అనుకూలంగా ఉంది,వెంటనే ప్లాటుఫారం లపైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు, ఇటీవల పట్టణం లో జరిగిన కత్తులతో దాడి సంఘటనలు ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నాయి,గంజాయి,మద్యం కు బానిసలుగా మారిన కొందరు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు అటువంటి వారిని అదుపు చేస్తే తప్ప పట్టణం లో ఇలాంటి సంఘటనలను అదుపు చేయడం అసాధ్యమని పలువురు భావిస్తున్నారు.

కుక్కల దాడిలో 18 గొర్రెలు మృతి

విశాలాంధ్ర- వాకాడు: ఇటీవల కాలంలో జనజీవనాన్ని వీధి కుక్కలు భయభ్రాంతుల గురి చేస్తున్నాయి. చిన్న పిల్లల నుంచి పెద్దవారి దాకా గత రెండు నెలలలోనే అనేక ప్రాంతాలలో వీధి కుక్కల దాడిలో గాయపడిన వారుకూడా ఉన్నారు. అయితే తాజాగా వాకాడు మండలం దుగరాజపట్నంలో బుధవారం రాత్రి వీధి కుక్కలు ఓ గొర్రెల మందపై దాడి చేసి 18 గొర్రెలను చీల్చి చండాడాయి. వీధి కుక్కలను నియంత్రించి ప్రజలను జీవరాసులను ప్రమాదాలు బయలుదేరి నుంచి కాపాడాల్సిన పంచాయతీ అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టకపోవడంతో ఆ పంచాయతీకి చెందిన ఓ రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. దుగరాజపట్నం పంచాయతీ పరిధిలో విపరీతమైన వీధికొక్కలు వీరవిహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని కోరుతున్నారు. కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

మానవత్వం చాటుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - కుప్పం : గుర్తు తెలియని వాహనం ఢీ కొని రోడ్డు పై గాయాలతో శాంతిపురం బ్రిడ్జి వద్ద పడివున్న వ్యక్తిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకి జెడ్పీ చైర్మన్ శ్రీ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కే.ఆర్.జే భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ సహకరించారు. కుప్పం పర్యటన ముగించుకుని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెళ్తున్న సమయంలో ఘటన చోటుచేసుకుంది. గమనించిన మంత్రి వెంటనే దగ్గర ఉండి విరిగిన కాలుకు ప్రథమ చికిత్స చేయించి కట్టు కట్టించి ఆసుపత్రికి 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు.

నేషనల్ హైవే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు-తచ్చూరు నేషనల్ హైవే లో భూములు కోల్పోయి న రైతులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు మీనవేషాలు వేయడం సరైనది కాదని వెంటనే రైతులకు నష్టపరహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు తచ్చూరు నేషనల్ హైవే పరిధిలో జిల్లాలో 8 మండలాలు భూములు సేకరణ చేశారని అయితే 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరహారం చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్యం వహించారని అన్నారు. కొంతమందికి అరకొర చెల్లించినప్పటికీ ఇంకా అనేకమందికి నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రైతులు ఆఫీసులు చుట్టూ తిరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ఇక్కడికి అక్కడికి వెళ్ళండి అని తిప్పించుకుంటున్నారు. తప్ప రైతులకు నష్టపరిహారం మాత్రం రావడం లేదన్నారు. ఈ హైవే కి సంబంధించి సమాచారం కోసం నేషనల్ హైవే ఆఫీసులో అడిగిన అక్కడ ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బి.ఎన్.రెడ్డి కాలనీలో ఉన్న ఆఫీస్ లో మాత్రం అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండరు. ఆర్డీవో గారు చెప్పిన సమాచారం ఇవ్వకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఉన్నతాధికారులు సమావేశాలు పెట్టిన సందర్భంగా చెప్పన్న తర్వాత పట్టించుకున్న పరిస్థితి లేదని ఆరోపించారు.ఇప్పటికైనా నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఐసిడిఎస్‌లో పోస్ట్ భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా పరిధిలోని ఐసిడిఎస్ లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, మినీ కార్యకర్త,, హెల్పర్ పోస్టులు భర్తీకి అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు పోస్ట్ లు22, మీ కార్యకర్తల పోస్టులు 10, హెల్పర్ పోస్ట్ లు 55 మొత్తం 87 పోస్టుల భర్తీకి అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. పదో తరగతి పాసై స్థానికంగా నివాసం ఉన్న యువతులు మాత్రమే వచ్చే నెల 13వ తేదీ లోగా దరఖాస్తులను సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో రోస్టర్ ప్రకారం అందజేయాలని తెలిపారు.

ఇంటర్‌లో విజయం విద్యార్థులు విజయభేరి

విశాలాంధ్ర -చిత్తూరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో చిత్తూరు విజయం విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారు. ద్వితీయ సంవత్సరంలో 46 మంది విద్యార్థులు 950 కన్న ఎక్కువ మార్కులు సాధించగా, 113 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారని కాలేజీ అధినేత తే జో మూర్తి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 46 మంది విద్యార్థులు 450 కన్నా అధికంగా మార్కులు సాధించారని, 124 మంది విద్యార్థులు 400 కు పైగా మార్కులు సాధించినట్లు వివరించారు. ఇంటర్మీడియట్లో అత్యధిక మార్పు సాధించిన విద్యార్థులను కాలేజీ అధినేత తేజో మూర్తి అధ్యాపకులు అభినందించారు.

ఆకట్టుకున్న దుర్యోధన వద

విశాలాంధ్ర - పాలసముద్రం: మండలంలోని ఆముదాల గ్రామంలో వెలసిన శ్రీ ధర్మ రాజుల ద్రౌపదమ్మ వారి దేవస్థానం నందు జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా గురువారం నాడు దుర్యోధని భీముని యుద్ధఘట్టాన్ని దుర్యోధన పాత్రలో గోవిందయ్య భీముని పాత్రలో బాలాజీ రెడ్డి యుద్ధ సన్నివేశాన్ని ఎంతో రక్తి కట్టించారు ప్రజలు కూడా ఎంతో ఆసక్తిగా తిలకించారు తరువాత టీటీడీ అన్నమాచార ప్రాజెక్ట్ ఆర్టిస్ట్ జ్ఞాన కోకిల భాగవతారని శారద ఈ సన్నివేశాన్ని హరికథ రూపంలో ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ కు భూమి పూజ

పాలసముద్రం విశాలాంధ్ర. మండలంలోని బాలకృష్ణ పురం లో ఆర్వో ప్లాంటకు గురువారం నాడు సర్పంచ్ త్యాగరాజు శిబా భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన నీరు అందించడం లక్ష్యంగా ఈ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగరాజు విజయ తదితరులు పాల్గొన్నారు

నేడు రేపు మంత్రి పర్యటన

గంగాధరనెల్లూరు - విశాలాంధ్ర: నేడు రేపు గడపగడప కార్యక్రమంలో భాగంగా మంత్రి నారాయణస్వామి అంబోదరవల్లి ఎల్లాపల్లి గ్రామ సచివాలయ పరిధిలో మంత్రి గడప గడప కార్యక్రమం నిర్వహిస్తారని ప్రజలు కూడా తమ సమస్యలను మంత్రికి తెలియపరచవచ్చునని ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు

కుక్కలదాడిలో దుప్పి మృతి

విశాలాంధ్ర - కార్వేటినగరం: కుక్కల దాడిలో దుప్పి మృతి చెందిన సంఘటన మండల పరిది ,లోని కేశవకుప్పం ఎస్టీకాలనీలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలిలా.. అటవీ ప్రాంతం నుంచి తాగు నీటి కోసం కేశవకుప్పం ఎస్టీ కాలనీ వైపు రావడంతో గ్రామంలోని కుక్కలు దాడి చేసి గాయపరచడంతో దుప్పి మృతి చెందిందని తెలిపారు. దీంతో మృతి చెందిన దుప్పిని కార్వేటినగరం సమీపంలోని కుప్పానగుంట నర్సరీ వద్ద పశు వైద్యాధికారి డాక్టర్ హేమాద్రి పంచనామ నిర్వహించి అనంతరం ఖననం చేశారు. గత వారం క్రితం కూడా కేశవకుప్పం అటవీప్రాంతంలో కుక్కల దాడికి దుప్పి మృతి చెందిందని అన్నారు. వారి వెంట అటవీశాఖ దిబ్బంది పలువురు ఉన్నారు.

అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు

పలమనేరు - విశాలాంధ్ర : చిత్తూరు జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తల పోస్టులు 22 మినీ కార్యకర్తల పోస్టులు 10 అంగన్వాడి హెల్పర్ పోస్టులు55 మొత్తం 87 పోస్టులకుగాను జిల్లా కలెక్టర్ వారి ఆమోదం తెలిపి ఉన్నారు. ఈ యొక్క ఖాళీ వివరాలు సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో అంగన్వాడి కేంద్రాల వారిగా పోస్టుల వారీగా రోస్టర్ వారీగా అందుబాటులో ఉన్నాయి. అంగన్వాడి కేంద్రం గ్రామ వార్డు పరిధిలో ఉన్న స్థానిక వివాహితులు పదవ తరగతి పాసైన వారు రోస్టర్ ను అనుసరించి సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో 29-42023 ఉదయం 10 గంటలనుండి 13-52023 సాయంకాలం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులు సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో నే సమర్పించాలి.ఇతర వివరాల కొరకు సంబంధిత సిడిపిఓ కార్యాలయమును సంప్రదించవచ్చును.

రూ. 2 కోట్లతో టిటిడి కళ్యాణ మండపానికి భూమిపూజ

విశాలాంధ్ర - పెనుమూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి దేవాలయాల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం సహకారం తో కృషి చేస్తున్నార ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి పేర్కొన్నారు.గురువారం జీడీ నెల్లూరు నియోజక వర్గ పరిధి లో పెనుమూరు మండల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి,టిటిడి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డితో కలసి తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపము నకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్,రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, చిత్తూరు ఆర్డిఓ రేణుకా, ఆరు మండలాల జడ్పీటీసీ లు, ఎంపిపి లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదటగా జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమయ్యింది.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కె.నారాయణ స్వామి మాట్లాడు తూ.. తిరుమల తిరుపతి దేవస్థానం సహకారం తో దేవాలయాల అభివృద్ధికి ముఖ్య మంత్రికృషిచేస్తున్నారనన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఈ నియోజకవర్గంలో రెండు 50 పడకల ఆసుపత్రినిమంజూరు చేయడంతో పాటు కలిగిరి కొండ, వేణుగోపాల స్వామి ఆలయాల అభివృద్ధి కి కృషి చేశారన్నారు. టిటిడి కళ్యాణ మండపం నిర్మాణము నకు 20 శాతం మ్యాచింగ్ గ్రాండ్ కట్టవలసి ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పెద్ద మనసుతో మ్యాచింగ్ గ్రాంట్ కట్టే పని లేకుండా మంజూరు చేశారని, హిందూ ధర్మ ప్రచారంను టిటిడి యంత్రాంగం విస్తృతంగా చేస్తున్న దని, అందులో భాగంగా ఆలయాల నిర్మాణానికి పూర్తి సహకరిస్తున్నా౦`న్నారని తెలిపారు.టిటిడి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో అభివృద్ధి బాగా జరుగుతోందని తెలిపారు. రెండు 50 పడకలఆసుపత్రులు,డిగ్రీ కాలేజీ, మూడు ఇరిగేషన్ ప్రాజెక్టుల ను ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. డిప్యూటీ సీఎం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకను గుణంగా పేదవారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం పనిచేస్తున్నారని అభినందించారు. నియోజకవర్గంలో ఎకరా 12 సెంట్లలలో రూ.2 కోట్లతో కళ్యాణ మండపం నిర్మాణమునకు భూమి పూజ చేయడం సంతోషమని తెలిపారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి ముందుగా 20 శాతం మ్యాచింగ్ గ్రాంట్ అనగా 40 లక్షలు చెల్లించాల్సి ఉండగా డిప్యూటీ సీఎం అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి గారి అనుమతితో టీటీడీ బోర్డులో ఆమోదం తెలిపి కళ్యాణ మండపం మంజూరు చేయడం జరిగిందని, పేదలకు మంచి చేసే సదుద్దేశంతో డిప్యూటీ సీఎం చేసిన అభ్యర్థనను ముఖ్యమంత్రి ఆమోదించారని తెలిపారు. దళితులు, గిరిజనులు ఉన్న ప్రాంతాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలను నిర్మించేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టామని తద్వారా స్వామి వారి దర్శన భాగ్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని, ఇందులో 1000 ఆలయాలు నిర్మాణం జరుగుతున్నదని దీనితో పాటు మరో 2000 ఆలయాలు మంజూరు చేయడం జరిగిందని, జీడి నెల్లూరు నియోజకవర్గానికి 75 ఆలయాలు మంజూరు చేశామన్నారు.టిటిడి పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పూర్తి పారదర్శకంగా సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి ము%శి%గిటికే ప్రభుత్వ సేవలను తీసుకొని వచ్చారన్నారు. హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కృషి చేస్తుందని, స్వామి వారి దర్శనం నిమిత్తం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం, హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఆలయాలను శ్రీవాణి ట్రస్టు నిధులతో నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గత 40 సంవత్సరాలుగా జీడి నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి డిప్యూటీ సీఎం కృషి చేస్తున్నారని గ్రామీణ ప్రాంతాలలో అతిపెద్ద సాఫ్ట్వేర్ కంపెనీని నెలకొల్పి దాదాపు 4500 మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ రాజు టీటీడీకి పది లక్షల రూపాయల విరాళంనకు సంబంధించిన చెక్కును చైర్మన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిధుల చేతుల మీదుగా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున పదిమందికి మూడు చక్రాల మోటార్ సైకిల్ ను అందజేశారు. ప్రకృతి వ్యవసాయం నకు సంబంధించి ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించిన పోస్టర్స్ ను డిప్యూటీ సీఎం టిటిడి చైర్మన్ తదితరులు ఆవిష్కరించారు.

సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

పలమనేరు - విశాలాంధ్ర: ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పలమనేరు సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే ఉన్నతమైన ర్యాంకులు సాధించారు.ఇందులో మొదటి సంవత్సరానికి సంబంధించిన యోగిత అను విద్యార్థిని ఎంపీసీ గ్రూపు నందు 464/470 అల్ఫియా అను విద్యార్థిని బైపీసీ గ్రూపు నందు 432/440 మీనా అను విద్యార్థిని ఎంఈసి గ్రూపు నందు 462/500 సీఈసీ గ్రూపు నందు పవన్ 478/500 మార్కులను సాధించారు.రెండవ సంవత్సరానికి సంబంధించిన వైష్ణవి అను విద్యార్థిని ఎంపీసీ గ్రూప్ నందు 981/1000 సంగీత అను విద్యార్థిని బైపీసీ గ్రూపు నందు 981/1000 పవన్ అను విద్యార్థి ఎం ఈ సి గ్రూపు నందు 953/1000 నజీరా అను విద్యార్థిని సీ ఈ సీ గ్రూపు నందు 976/1000 మార్కులను సాధించారు.రాష్ట్రస్థాయిలో అత్యున్నత ర్యాంకులను ప్రతి గ్రూపులోను రాష్ట్రస్థాయి మార్కులను సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను వారిని ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని కళాశాల యాజమాన్యం ఎంవిఆర్ రెడ్డి ప్రమోద్ కుమార్ కిషోర్ కుమార్ లు అభినందించారు.

మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

పలమనేరు - విశాలాంధ్ర : మార్చి 2023 లో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించారు. ద్వితీయ ఎంపీసీ గ్రూపు నందు భరత్ కుమార్1000 మార్కులకు గాను 989 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకులో నిలువగా బైపీసీ గ్రూపు నందు రేష్మ 1000కి 984 ఎం ఈ సి నందు పవన్1000కి 959 సీఈసీ గ్రూపునందు అఫ్రీన్ తాజ్ మరియు హర్షిత1000కి 948 మార్కులుసాధించారు.ద్వితీయ సంవత్సరంలో 120 మంది విద్యార్థులకు900 మార్కులు పై బడి రావడం మా కళాశాలకు గర్వకారణం అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ నందు మౌనిక470 మార్కులుకు 465 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకులో నిలువగా బైపీసీ గ్రూపు నందు రీత శ్రీ 440 మార్కులకు429 ఎంఈసి గ్రూపు నందు రశ్మిత 500 మార్కులుకు 483 మార్కులు సీఈసీ గ్రూపు నందు రజిత500 మార్కులకు469 మార్కులు సాధించారు. ఈ విజయానికి కారకులైన మా అధ్యాపక బృందానికి విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉద్యోగులకు అపరాధ రుసుము విధింపు

విశాలాంధ్ర- చిత్తూరు : నగరపాలక సంస్థ పరిధిలో సిటిజన్ చార్ట్ అమలులో భాగంగా మున్సిపల్ సర్వీసులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార విషయంలో నిర్ణీత సమయంలో (ఎస్ఎల్ఏ) పరిష్కరించని అధికారులపై నగర కమిషనర్ జె అరుణ కఠిన చర్యలు తీసుకున్నారు. పౌర సేవలు, ఫిర్యాదులను పరిష్కరించడంలో జాప్యం చేసిన అధికారులకు నిబంధనలు ప్రకారం అపరాధరసం విధిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో పౌర సేవలు, ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రాధాన్యతను బట్టి నిర్ణీత సమయాన్ని నిర్ణయించారు. నిర్ణీత సమయంలోపు పౌర సేవలు, ఫిర్యాదులను పరిష్కరించాలని కమిషనర్ ఇదివరకే పలుసార్లు హెచ్చరించారు. రోజువారి నిర్వహించే శాఖాపరమైన సమీక్ష సమావేశాల్లోనూ ఇదే అంశాన్ని స్పష్టం చేశారు. అయినా పలు విభాగాల్లో అధికారులు, ఉద్యోగుల తీరు మారకపోవడంతో గట్టి చర్యలకు ఉపక్రమించారు. కొళాయి కనెక్షన్లు, ట్రేడ్ లైసెన్సులు, ఆస్తి పన్నుకు సంబంధించిన పౌర సేవలు, ఫిర్యాదులను నిర్దేశించిన సమయంలో పరిష్కరించని అధికారులకు అపరాధ రుసు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పౌర సేవలు, ఫిర్యాదుల పరిష్కారంలో ఒక్కరోజు జాప్యానికి రూ.100 చొప్పున అపరాధ రుసుం విధించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం, రెవెన్యూ విభాగం సంబంధించి 14 మంది అధికారులుఉద్యోగులు, ఇద్దరు అమినిటీ కార్యదర్శులు, నలుగురు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులకు వారి సర్వీసుల సంఖ్య బట్టి అపరాధ రుసుం విధించారు.

కళాశాల టాఫర్ గా పీ.అకీఫా

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాల టాఫర్గా అకీఫా నిలిచిందని రాజా కుమార రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం రాజు తెలిపారు. బుధవారం రాత్రి వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల వివరాలను ప్రిన్సిపాల్. వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో పీ.అకీఫా(బైపీసీ) 440 మార్కులకు 397 మార్కులు సాధించి కళాశాల టాఫర్గా నిలిచినట్లు పేర్కొన్నారు. అలాగే పీ.లిఖిత (బైపీసీ) 440 మార్కులకు 274 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. అదే ఎంపీసీలో పీ. కౌషిక్ 216 మార్కులు సాధించి తృతీయస్థానంలో నిలిచారు. అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో సి.అరుణ్ (ఎంపీసీ) 1000 మార్కులకు 832 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారని, వి.సుప్రియ(ఎంపీసీ) 759. మేనక (బైపీసీ) 767, షర్మిల(బైపీసీ) 644 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. కళాశాల మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 17.05 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం : చిట్టిబాబు నాయుడు

విశాలాంధ్ర - కార్వేటి నగరం : 2024లు జరిగే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జీడి నెల్లూరు టిడిపి కోఆర్డినేటర్ భీమునేని చిట్టిబాబు నాయుడు అన్నారు. గురువారం మండలంలోని సురేంద్ర నగరం, కేయంపురం డిఎం పురం గ్రామాల్లో ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వములో అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. అలాగే సామాన్యుడు ఇల్లు కట్టుకోలేని స్థితిలోనిరుపేదలు ఉన్నారని 5000 నుంచి ?7,000 వరకు అమ్ముతుందని, దాని గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్ రాయ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, నాయకులు వాసుదేవ రెడ్డి తిరుమల నాథ్, మనోహర్ నాయుడు, దామోదరం, సోమశేఖర్ యాదవ్, సుబ్రహ్మణ్యం, ధనంజయ వర్మ, సంధాని, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ప్రజల ముంగిటకు తెచ్చిన ఘనత జగన్ దే

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర - తిరుపతి: బంగారు పాళ్యెం మండలంలోని కూర్మాయి వల్లె సచివాలయం పరిధిలోని గ్రామాలలో గురువారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమాన్ని గ్రామీణ ప్రజల ముంగిటకే తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కు దక్కిందన్నారు. అనంతరం గ్రామాలలో పర్యటిస్తూ గడపగడపకు వెళ్లి స్థానికులతో మాట్లాడుతూ వారి యొక్క కష్ట సుఖాలను గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేకు తమ యొక్క సమస్యలను గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, మాజీ ఎంపీపీ సుగుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ ఇందు శేఖర్ రెడ్డి, సర్పంచ్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

వాణీ కళాశాల విద్యార్థుల ప్రతిభ...

విశాలాంధ్ర - వి. కోట: రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని వాణి జూనియర్ కళాశాల విద్యార్థులు మరో మారు విజయకేతనం ఎగుర వేశారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసి గ్రూప్ లో ఎస్. ప్రవల్లిక 980/1000, ఎం. ఆర్. పూజిత 978/1000, మార్కులు సాధించగా బైపీసీ గ్రూప్ లో చిరంజీవి 964/1000, సాధించాడు. అలాగే ఎంఇసి గ్రూప్ లో తనూజ 945/1000, సిఇసి గ్రూప్ లో కళ్యాణ్ 935/1000. సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులతో పాటు కళాశాల అధినేత డి. ఆర్. బాలగురునాద్ అభినందించారు.

108 సిబ్బందిని మోసం చేస్తున్న అరబిందో సంస్థ



విశాలాంధ్ర - చౌడేపల్లి :మండలంలోని జిల్లాలోనూ పనిచేస్తున్న 108 సిబ్బందికి నాలుగు నెలలైనా జీతాలు ఇవ్వకపోవడంతో చానా ఇబ్బందులకు గురి అవుతున్నారు అరబిందో సంస్థ వారు ఒక్కొక్క వ్యక్తి దగ్గర 30000 రూపాయలు తీసుకొని శిక్షణ ఇచ్చారు కానీ నెలనెలా మాత్రం జీతాలు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు కష్టమైనా నష్టమైనా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న వ్యక్తినైనా సమయానికి ఆరోగ్య కేంద్రానికి చేసేవాళ్లే 108 సిబ్బంది అలాంటి వాళ్లకి నెల నెల జీతాలు ఇవ్వకపోవడం సమంజసం కాదు 108 వాహనానికి డీజిల్ పోస్తే సరిపోతుందా సిబ్బంది చార్జి కిలేక ఇంటి పరిస్థితి జరగక ఈ ఉద్యోగం నందు చేరినారు అప్పులు చేసుకొని భార్య పిల్లలతో జీవనం గడపాలంటే అప్పులు చేయక తప్పదు నెలనెలా జీతం వస్తే కానీ ఇల్లు గడవని పరిస్థితుల్లో ఉన్నారు అధికారులు స్పందించి ప్రతినెల 108 సిబ్బందికి జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

డైట్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ శేఖర్



విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ డాక్టర్ శేకర్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా ఇన్చార్జి డీఈవోగా ఉంటున్న డాక్టర్ శేఖర్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రెగ్యులర్ డైట్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. గతంలో డైట్ సీనియర్ అధ్యాపకులుగా ఉంటున్న ప్రభాకర్ ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్గా వ్యవహరించే వారు. ఈ క్రమంలో భాగంగా ప్రిన్సిపాల్గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శేఖర్ను జిల్లా కామన్ పరీక్షా విభాగం(డీసీఈబీ) కార్యదర్శి కే. హేమారెడ్డి శాలువకప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యాబోధనలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సమూల మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు విద్యబోధనలు చేపట్టాలని, ప్రతి సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అనంతరం ఎస్టీయూ రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు కూడా ప్రిన్సిపాల్ను సన్మానించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయం

- ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం ఎర్రపాపి రెడ్డి గారి పల్లెలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయమని అన్నారు. వైసీపీ పాలనలో పేదరికమే ప్రమాణకంగా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా, అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న సారథ్యంలో పార్టీలకు, కులాలు ,మతాలు అతీతంగా పేదరికమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను గడపగడపలో అపూర్వ స్వాగతం లభించింది. గ్రామాలలో లబ్ధిదారులకు ఇష్టంగా తమ ఇళ్లకు , మొబైల్ ఫోన్లకు స్టిక్కర్లు అంటించుకున్నారు. లబ్ధిదారులు ఇళ్ల వద్ద ఎంపీపీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైదాన్ బి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

దుర్గా ప్రశాంతి హత్య కేసులో ముద్దాయి చక్రవర్తి అరెస్టు

విశాలాంధ్ర -చిత్తూరు చిత్తూరు నగరం కొండ మిట్ట లో ఈ నెల 18వ తేదీన బ్యూటీ పార్లర్ లో దుర్గా ప్రశాంతిని హత్య చేసి, ఆత్మహత్య ప్రయత్నం చేసిన చక్రవర్తిని తిరుపతి రుయా ఆసుపత్రి దగ్గర అరెస్ట్ చేసినట్లు దిశా డి.ఎస్.పి బాబు ప్రసాద్ చేసినట్లు తెలిపారు. డిఎస్పి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు కొండమిట్టలో గ్లో బ్యూటీ పార్లర్ నడుపుతున్న దుర్గాప్రశాంతికి గత సంవత్సరం అక్టోబర్ లో ఇన్ స్టా గ్రామ్ ద్వారా దుబాయిలో ఉండే చక్రవర్తి అనే వంట మాస్టర్ పరిచయమయ్యారు. అప్పటినుంచి అతను దుర్గాప్రశాంతితో చాటింగ్ చేస్తూ ఉండడంతో ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. ప్రశాంతి అంటే ఇష్టం పెంచుకున్న చక్రవర్తి తనని పెళ్లి చేసుకోమని అడిగాడు. చిత్తూరుకు వచ్చి ఇక్కడే ఉంటే, తన తల్లిదండ్రులతో ఒప్పించి పెళ్లి చేసుకోవచ్చని చెప్పింది. ఎలాగైనా ప్రశాంతిని పెళ్లి చేసుకోవాలనే నిర్ణయంతో ఫిబ్రవరి 6వ తేదీ చక్రవర్తి దుబాయ్ నుంచి నేరుగా చెన్నైలో దిగితే ప్రశాంతి చెన్నై వెళ్లి చక్రవర్తిని చిత్తూరుకు పిలుచుకొని వచ్చింది. చక్రవర్తి చిత్తూరులో ఒక చిన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని పొన్నియమ్మ గుడి దగ్గర ప్రారంభించి, తన తల్లిని కూడా పిలిపించుకున్నాడు. చిత్తూరులో చక్రవర్తి తరచుగా ప్రశాంతిని కలుస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ప్రశాంతి చక్రవర్తిని, అతని అమ్మని తన అమ్మ ఇందిరాకి కూడా పరిచయం చేసింది. అయితే ఈ మధ్యలో ప్రశాంతి తనని పట్టించుకోకుండా వేరే అబ్బాయితో సన్నిహితంగా ఉంటోందని, తనకి అబద్ధం చెప్పి వేరే ఊరికి ఆ వ్యక్తితో వెళ్లిందనీ, ప్రశాంతి తన ఫోన్ ని స్విచాఫ్ చేయడంతో చక్రవర్తికి అనుమానం పెరిగి ఆమె కదలికలపై నిఘా పెట్టాడు. గత నెల 17వ తేదీ రాత్రి ప్రశాంతి కోసం రైల్వే స్టేషన్లో కాపు కాశాడు. ఆమె ట్రైన్లో నుంచి దిగి ఇంటికి వెళ్ళాక రైల్వే స్టేషన్ దగ్గరే చక్రవర్తి ఒక వ్యక్తితో అతనితో ప్రశాంతి సన్నిహితంగా ఉంటోందని అనుమానంతో గొడవ పడ్డాడు. ఇది తెలుసుకున్న ప్రశాంతి చక్రవర్తితో ఫోన్లో బాగా గొడవపడి, అతనికి తను అనుకున్నట్టుగా సామాజిక స్థితి లేదని, అంతగా అనుమానించే వ్యక్తితో తను భవిష్యత్తులో ఉండలేనని ఇంట్లో వాళ్ళు కూడా రోడ్డు పైన ఆమ్లెట్లు వేసుకొనే వ్యక్తితో పెళ్లికి ఒప్పుకోరని కనుక అతను తన దారి తను చూసుకోవచ్చనీ, ఫోన్లో తనతో ఉన్న చాటింగ్ అంతా తొలగించాలని ప్రశాంతి కచ్చితంగా చెప్పింది.దీనితో చక్రవర్తి ప్రశాంతి పై పూర్తిగా ద్వేషం పెంచుకొని, బ్రతికితే కలిసే బ్రతకాలని, లేకపోతే కలిసే చావాలని నిర్ణయం తీసుకున్నాడు. ప్రశాంతి నమ్మించి తనకు మోసం, ద్రోహం చేసిందనీ, తను బ్రతకాల్సిన అవసరం లేదని తన ఫోన్ లో ఒక సూసైడ్ నోట్ రాసుకున్నాడు. 18వ తేదీ మధ్యాహ్నం బ్యూటీ పార్లర్ కి వెళ్లి ఒంటరిగా ఉన్న ప్రశాంతితో తన ప్రేమను ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందనీ, తనకోసం అన్నీ వదులుకొని దుబాయ్ నుంచి వస్తే తనను పూర్తిగా పక్కన పెట్టేసిందని, తననే ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని గొడవ చేశాడు. వాదన ముదిరి, చక్రవర్తి విచక్షణ కోల్పోయి ప్రశాంతి పై దాడి చేసి ఆమెను చంపాలని ఆమె గొంతు నులుముతూ, నువ్వు దక్కనప్పుడు నేనెందుకు బ్రతకాలి ఇద్దరం కలిసే చచ్చిపోదామని అని చెబుతూ అక్కడే ఉన్న సేవింగ్ బ్లేడ్ తీసుకొని తన చేతుల మీద, మణికట్టుల మీద కోసుకోవడం మొదలుపెట్టాడు. రక్తం ఒక్కసారిగా చిమ్మి తనమీద పడడంతో ప్రశాంతి ఊపిరాడక భయాందోళనతో కుప్ప కూలిపోయింది. ఆమె చనిపోయిందని భావించి చక్రవర్తి తన గొంతు కూడా రెండు చోట్ల కోసుకొని రక్తస్రావంతో తను కూడ అపస్మారక స్థితిలో కూలిపోయాడు. రక్తపు మడుగులో వాళ్ళను చూసి ప్రశాంతి అమ్మ సమాచారం ఇచ్చింది. కొనప్రాణంతో ఉన్న చక్రవర్తిని, ప్రశాంతిని ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న టౌన్ సిఐ నరసింహరాజు, అధికారులు నేరస్థలం చేరి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. ఆసుపత్రిలో ప్రశాంతి అప్పటికే చనిపోయినట్టుగా ప్రకటించి చక్రవర్తిని రూయా ఆసుపత్రికి తరలించారు. ప్రశాంతి తండ్రి హెడ్ కానిస్టేబుల్ నాగరాజు పిర్యాదు మేరకు చక్రవర్తిపై హత్య, ఆత్మహత్యయత్నం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

చిత్తూరు జిల్ల రిషాంత్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ కేసులో విచారణ చేపట్టడం జరిగింది అన్నారు. ముఖ్యమైన సాక్ష్యులను విచారించి ఆధారాలు సేకరించి, 26. వ తేది చక్రివర్తిని తిరుపతి రూయ ఆసుపత్రి వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు.

శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్‌లో సులభ్‌లో పనిచేస్తున్న కార్మికులందరినీ చేర్చాలి

టీటీడీ సులబ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
సులబ్ కార్మికుల పోరాటానికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా నిరసన ధర్నాలు!
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్‌లో సులభ్ లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లం దర్నీ చేర్చి సులబ్ కార్మికుల సమస్యలను టీటీడీ యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి బైరాగి పట్టడి లోనీ ఏఐటీయూసీ కార్యాలయంలో తిరుపతి నగర ఏఐయుటిసి ముఖ్యుల సమావేశం కే వై రాజా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కే రాధాకృష్ణ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా సులబ్లో పనిచేస్తున్న సుమారు 3000 మంది కార్మికులు మెరుపు సమ్మెకు దిగి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించమని కోరితే టీటీడీ యాజమాన్యం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా యాజమాన్యం ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు . సులబ్ కార్మికులు లేకపోతే తిరుమలలో ఎంత తీవ్రమైన ఇబ్బందులు వస్తాయో తెలిసిన టిటిడి యాజమాన్యం వారి కష్టాలను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వేలాది మంది కార్మికులు రోడ్డు ఎక్కడానికి కారణం టిటిడి యాజమాన్యం అని తీవ్రంగా విమర్శించారు. 3000 మంది కార్మికుల కడుపులు కొట్టే విధానాలను ఉపసంహరించుకొని కార్మికులనందరిని టీటీడీ ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లో సభ్యులుగా చేర్చాలని అలాగే అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు ఆయన హెచ్చరించారు. శుక్రవారం సులబ్ కార్మికుల పోరాటానికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో సంఘీభావ పోరాట కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ టీటీడీ యాజమాన్యం, కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులపై కఠిన చర్యలు తీసుకుంటామని కార్మికులను భయభ్రాం తులకు గురి చేయడం ప్రజాస్వామ్యానికి కార్మిక హక్కులకు భంగం కలిగించ డమేనని అన్నారు . కలెక్టర్ ఎస్పీ లు చొరవతీసుకుని సులబ్ కార్మికులకు న్యాయం చేయడానికి అవసరమైన సూచనలు సలహాలు టిటిడి యాజమాన్యానికి ఇవ్వాలని ఆయన కోరారు. తిరుమల కొండ అత్యంత పవిత్రంగా శుభ్రంగా ఉన్నది అంటే అందుకు ప్రధానంగా సులబ్ కార్మికుల శ్రమ అన్న విషయాన్ని మర్చిపోవద్దని ఆయన హితవు పలికారు.గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సులబ్ కార్మికులకు వ్యతిరేకంగా బయటి వారిని తీసుకొని వచ్చి శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేయించాల నేటువంటి ఆలోచన మంచిది కాదన్నారు. మెరుపు సమ్మెకు దిగిన సులబ్ కార్మికులతో చర్చించి వారి సమస్య లను పరిష్కరించి వారి ద్వారానే పని చేయించాలని లేకుంటే ఏఐటీయూసీ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధపడాల్సి ఉంటుందని హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ శివ, సి హెచ్ శివకుమార్ , మహేంద్ర గోవింద్ స్వామి,ఏపీ బాల, శ్రీనివాసులు, రాజశేఖర్, సుధాకర్, ప్రమీల, సరిత తదితరులు పాల్గొన్నారు .

137 వ ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే హమాలీ కార్మికుల సెలవు

విశాలాంధ్ర -తిరుపతి : మేడే సందర్భంగా అమాలి కార్మికులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే అనే పురస్కరిం చుకొని నగరములో హమాలి కార్మికులు మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చుకుంటామన్నారు కావున మేడే రోజు పనికి సెలవు ప్రకటించాలని ఏఐటీయూసీ నగర సమితి తీర్మానించడం అయినది ఈ సందర్భంగా తిరుపతిలో ప్రధాన సెంటర్ లో స్టాండ్ లో జెండా ఆవిష్కరణలు ప్రదర్శనలు సభలు అన్నదాన సేవ కార్యక్రమాలు ప్రతిజ్ఞ కార్యక్రమంలో తదితర రూపాల్లో కార్మిక లోక మేడేను ఘనంగా నేర్పించుకుంటామని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి .రవి ఈ సందర్భంగా తెలిపారు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏ మంజునాథ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం బస్సు అధ్యక్షులు మంజునాథ్ గారు మే డే రోజు అమాలి కార్మికులు జరుపుకునే దానికి చాంబర్ ఆఫ్ కామర్స్ సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో. ఆర్ నాగరాజ్. బాబు .హమాలీ నాయకులు మునికృష్ణ.చిన్నబ్బా .గణేష్ .సింగిల్ .రమణ.శ్రీనివాసులు.కే. నాగ రాజు.జనార్ధన్. సాంబయ్య.తదితరులు పాల్గొన్నారు.

వేతనం చెల్లించండి

ఓ పారిశుధ్య కార్మికుని వేడుకోలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: దీర్ఘ కాలికంగా పెండింగులో ఉన్న వేతనం చెల్లించా లని ఓ పారిశుధ్య కార్మికుడు వేడుకుంటున్నాడు. స్పందనలో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించక పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తు న్నాడు. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం చిన్న సింగమాల పంచాయతీ లో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న బి.ప వన్ కుమార్ కు 15 నెలలుగా జీతం చెల్లించడం లేదు. ఈ కారణంగా ఆయన కుటుంబం పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అతను పనికి పోతేనే తప్ప ఆ కుటుంబం గడిచే పరిస్థితి లేదు. తనకు జీతం చెల్లించడం ఈ నెల 24వ తేదీ సోమవారం స్పందనలో తిరుపతి జిల్లా కలెక్టరు వెంకట్రమణారెడ్డికి కూడా ఆయన ఫిర్యాదు చేశాడు. అంతకు మునుపు పంచాయతీ అధికారులకూ పలు పర్యాయాలు ఫిర్యాదు చేశాడు. అయినా ఆయన సమస్య పరిష్కారం కాలేదు. అధికారులు ఇకనైనా స్పందించి తనకు న్యాయం చేయాలని పవన్ కుమార్ కోరుతున్నాడు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంజిఎం కళాశాల హవా..

అత్యుత్తమ రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రతిభ చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీకాళహస్తిలోని ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థులతు అత్యుత్తమ రాష్ట్ర స్థాయి ర్యాంకులతో హవా కొనసాగింది. మార్చి 2023 నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 85 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచింది. జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులతో శ్రీకాళహస్తి పట్టణంలో ఆదర్శంగా ఎంజీఎం కళాశాల నిలిచింది. జూనియర్ ఎంపీసీలో ఎస్ .భార్గవి 470 గాను 465 మార్కులు, కే.నందు 470 గాను 463 అదేవిధంగా జూనియర్ బైపీసీలో ఏ. పతాంజలి 440 మార్కులు గాను 430, ముని చిత్ర 440 మార్కులు గాను 420 మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ సీఈసీలో ఎస్.కె. జామీర్ 500 మార్కులు గాను 449, ఎస్కె. షాకీర్ 500 మార్కులకు 441 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపీసీలో పునీత్ రాజ్ కుమార్ 1000 మార్కులకు గాను 984 మార్కులు , సీనియర్ బైపీసీలో ధనుష్ రెడ్డి 1000 గాను 982, సీనియర్ ఏంఈసీలోఎస్. జ్ఞాన ప్రసూన 1000 మార్కులు గాను 973 మార్కులు, సీనియర్ సిఈసిలో ఎస్. విధిత 1000 గాను మార్కులు 947 సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పుష్పగుచ్ఛాలను బహుకరించి సన్మానించారు. విద్యార్థులు పై చదువుల్లో భాగా రాణించాలని ఆశీర్వదించారు .వారితో పాటు కళాశాల ప్రిన్సిపల్ వీ.ఎస్ రత్నం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇదే కృషి పై చదువులలో చూపి మంచి పురోగతిని సాధించాలని కోరారు. కళాశాల అధ్యాపకులు సభకు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక కృషి

- టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శనంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి టీటీడీ ప్రత్యేక కృషి చేస్తోందని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు.తిరుపతిలోని వినాయకనగర్ టీటీడీ క్వార్టర్స్ లో ఉద్యోగుల కోసం రూ 1.40 కోట్లతో నిర్మించిన ఫంక్షన్ హాల్ ను గురువారం ఆయన ప్రారంభించారు.అనంతరం చైర్మన్ శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల 20 సంవత్సరాల కల అయిన ఇంటిస్థలాలను సాకారం చేశామన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశంతో 300 ఎకరాల భూమి సేకరించి ఇందుకు అవసరమైన సొమ్ము జిల్లా కలెక్టర్‌కు చెల్లించామని చెప్పారు. భూమి చదును చేసి అభివృద్ధి చేసి ఉద్యోగులకు ఇంటి స్థలాలు అందించే ప్రక్రియ జరుగుతోం దని ఆయన తెలిపారు. ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు పొందేందుకు ఈ హెచ్ ఎస్ అమలు చేస్తున్నామ న్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఫంక్షన్ హాల్ నిర్మించామని, ఇక్కడ వంటగది, వాష్ రూములు , విశాలమైన ప్రాంగణం ఉన్నాయన్నారు. ఉద్యోగులు మరింతగా భక్తుల సేవ చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.పారిశుధ్య కార్మికుల సమ్మె సరికాదుభక్తులకు ఇబ్బంది కలిగించేలా సులభ్ పారిశుధ్య కార్మికుల సమ్మెకు దిగడం సరైంది కాదన్నారు. ముందస్తు నోటీసు లేకుండా తీసుకున్న ఈ నిర్ణయంపై టీటీడీ యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారులు, ఉద్యోగులు భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ చెప్పారు. ఇదే సందర్భంలో కార్మికుల బెదిరింపులను టీటీడీ లెక్క చేయదనే విషయం గుర్తించాలన్నారు.భక్తులను మోసగించేలా కొన్ని ఫేక్ వెబ్సైట్లు వ్యవహరిస్తున్నాయని అలాంటి వాటిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని శ్రీ వైవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.టీటీడీ ఈవో ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్,జే ఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఈ శ్రీనాగేశ్వరరావు, ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఎస్టేట్ ఓఎస్డీ శ్రీమల్లిఖార్జున, డిప్యూటీ ఈవో స్నేహలత పాల్గొన్నారు.

స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి హృదయాలయలో ప్రపంచస్థాయి ప్రమాణాలు

- కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ అంశాల్లో వైద్యులకు శిక్షణ
- నూతన వైద్య పరికరాలు తయారీ కోసం ల్యాబ్ ఏర్పాటు చేస్తాం
- నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్ పాయ్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతిలో టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి హృదయాలయ ఆసుపత్రుల్లో ప్రపంచస్థాయి వైద్య ప్రమాణాలు పాటిస్తున్నారని ప్రముఖ పీడియాట్రిక్ సర్జన్, నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిను బాజ్ పాయ్ ప్రశంసించారు. గురువారం ఆయన టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డితో కలిసి శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్ ఆసుపత్రులను సందర్శించారు.ఎస్పీసీహెచ్‌సీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వలు వార్డుల్లో వున్న చిన్నారులు, గుండె జబ్బులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న చిన్నారులను, క్యాథ్‌ల్యాబ్, ఐసీయూ తదితర కేంద్రాలను డాక్టర్ బాజ్ పాయ్ సందర్శించి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం బర్డ్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడ్డెప్ప రెడ్డి నిరుపేదలకు ఉచితంగా మోకాలి కీళ్ల మార్పిడి మరియు ఆర్థో సంబంధిత వ్యాధులకు అందిస్తున్న చికిత్సలను డాక్టర్ బాజ్ పాయ్ కు వివరించారు.ఆ తరువాత డాక్టర్ బాజ్ పాయ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ టీటీడీ ఆసుపత్రులలో నిరుపేదలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు, మోకీలు, తుంటి మార్పిడి, అత్యంత సంక్లిష్టమైన వెన్నుపూస ఆపరేషన్లు, గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, బర్డ్ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలు, స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారన్నారు. పద్మావతి ఆసుపత్రిలో ఇప్పటి వరకు 1300 గుండె సంబంధిత ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. దేశం నలుమూలలతో పాటు పక్క దేశం నుంచి కూడా చిన్నపిల్లల తల్లిదండ్రులు ఇక్కడికి చికిత్స కోసం వస్తుండం గొప్ప విషయమన్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆధ్వర్యంలో దేశం మొత్తం మీద వైద్యరంగంలో అమలవుతున్న కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తామని తెలిపారు. తమ బోర్డు ఆధ్వర్యంలో స్పెషలిస్టులను తయారు చేయడం జరుగుతుందన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ, అర్హులైన వారికి ఫెలోషిప్ లు అందిస్తున్నామని వివరించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ గతేడాది 14 ఫెలోషిప్ లు అందించారని, ఈ ఏడాది మే నెలలో మరికొన్ని ఫెలోషిప్పులను అందిస్తారని తెలియజేశారు. కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ అంశాల్లో వైద్యులకు శిక్షణ ఇస్తామన్నారు. క్యాన్సర్ రోగుల కోసం వినియోగించే లీనియర్ యాక్సిలరేటర్ రూ.50 కోట్ల వ్యయం అవుతుందని, మన దేశంలో ఇలాంటివి కొన్ని వందల సంఖ్యలో కావాల్సి ఉందన్నారు. ఇలాంటి ఖరీదైన వైద్య పరికరాలను ఉత్పత్తి చేసేందుకు మన డాక్టర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బర్డ్ ఆసుపత్రిలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సౌకర్యాలు ఉన్నాయని తెలియజేశారు. వైద్య రంగంలో నూతన పరికరాల తయారీ కోసం బర్డ్ లో ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం దేశంలోని 5 ప్రముఖ ఐఐటీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవో శ్రీ ఏవి ధర్మారెడ్డి, జెఈవో శ్రీమతి సదా భార్గవిని ఆయన అభినందించారు.ఈఈ కృష్ణారెడ్డి, ఎస్పీసీహెచ్‌సీకి చెందిన డాక్టర్ గణపతి, బర్డ్ వైద్యులు డాక్టర్ రామూర్తి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సీఆర్. రెడ్డి మృతి తీరని లోటు : ఎమ్మెల్సీ మేరిగమురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : డాక్టర్ సీఆర్. రెడ్డి మృతి గూడూరు డివిజన్ ప్రజానీకానికి తీరని లోటని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. గురువారం గూడూరు పట్టణంలో ఆయన డాక్టర్ జనార్ధన్ రెడ్డి, రోహిణి దంపతులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్. రెడ్డి సేవలు ఆజరామజరమన్నారు. గూడూరు పట్టణంలోని సీఆర్. రెడ్డి ఆస్పత్రి పేదలకు ఒక వరం లాంటిదన్నారు. నెల్లూరులో రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల ఏవిధంగా తక్కువ ఖర్చుతో సేవలందిస్తుందో అలాగే గూడూరులో డాక్టర్ సీఆర్. రెడ్డి ఆస్పత్రి నిరు పేదలకు సేవలందిస్తోందని కొనియాడారు. అనంతరం ఇటీవల మృతి చెందిన డాక్టర్ సీఆర్. రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గూడూరు మండల కన్వీనర్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ లో రోటరీ దివ్యాంగుల భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతగా రొటేరియన్ చుండూరు రామ్మోహన్ రావు 52వ జన్మదినం సందర్భంగా రోటరీ దాతగా వ్యవహరించారు. రామ్మోహన్ రావుకు రోటరీ సభ్యులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ వెస్ట్ ప్రెసిడెంట్ ధనంజయ రెడ్డి, ముని గిరీష్, రామ్మోహన్ రావు, సేగు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, రాఘవరెడ్డి, సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం గూడూరు బాలాజీనగర్ లో పువ్వాడ సుధాకర్ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు పువ్వాడ సాయి జస్వంత్, కుటుంబ సభ్యుల సహకారంతో గురువారం 40 మంది నిరుపేద మహిళలకు చీరలు, వెజిటబుల్ బిరియాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రటరీ జీ. చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, తూపిలి యశ్వంత్, కార్యవర్గ సభ్యులు రాము, కుమార్ నాయుడు, కేఆర్ఎం, కోట వెంకటేశ్వర్లు, నాగరాజు, కృష్ణారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం విందురు గ్రామంలో ఇటీవల శ్రీనివాసులు, కొండా వెంకటేశ్వర్లు యేరు గట్టు దాటుతుండగా ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు విందూరు గ్రామంలోని వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు వైసీపీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకం అయినా అర్హతని బట్టి వారికి అందచేపిస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు విందూరు వైసీపీ నాయకులు ఉన్నారు.

మందుబాబుల అడ్డాగా భరద్వాజ తీర్థం

- నిద్ర మత్తులో భద్రతా సిబ్బంది

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణ శివారులో ఉన్న భరద్వాజతీర్థం (లోబావి) మందుబాబులకు అడ్డాగా మారింది. ఇది ఎంతో పవిత్రమైన స్థలం. శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చే భక్తులు చాలా మంది భరద్వాజతీర్థంకు వెళ్లి అక్కడ ఉన్న కోనేరులో స్నానం చేస్తుంటారు. అదేవిధంగా అక్కడ ఉన్న భరద్వాజ మహర్షిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు. ముక్కంటి భక్తులతో పాటు శ్రీకాళహస్తి పట్టణ వాసులు చాలా మంది భరద్వాజతీర్థం వద్దకు వెళ్లి విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు. ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదనే ఉద్దేశ్యంతో ఆలయం తరపున ప్రత్యేక భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు. అయితే ఆలయ అధికారుల పర్యవేక్షణ లోపం... భద్రతా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా భరద్వాజ తీర్థం ఇటీవల కాలంలో మందుబాబులకు అడ్డాగా మారింది. పగలు, రాత్రి తేడా లేకుండా మందుబాబులు కొందరు భరద్వాజతీర్థం వద్దకు వెళ్లి బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. భక్తులు ఇది చూసి నివ్వెర పోతున్నారు. భక్తులు ఎవరైనా ప్రశ్నిస్తే మందుబాబులు వారిని బెదిరిస్తున్నారు. ఎంతో పవిత్రమైన భరద్వాజతీర్థంను మందుబాబులు అపవిత్రం చేస్తున్నారు. ఈ విషయం ఆలయ అధికారులకు తెలిసినా ఏమీ పట్టించుకోవడం లేదు. ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి భరద్వాజతీర్థంలో మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ముక్కంటి భక్తులు, శ్రీకాళహస్తి వాసులు కోరుతున్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

శ్రీరామ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీ రామ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో అన్నాస్వామిపల్లి గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమంను నిర్వహించారు. రేణిగుంట మండలం కరకంబాడీ తిరుపతి రహదారి లో ఉన్న శ్రీ రామ ఇంజనీరింగ్ కాలేజ్ జాతీయ సేవ విభాగం ప్రత్యేక శిబిరం లో భాగంగా గురువారం నాలుగవ రోజు స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్స్ గ్రామంకు వెళ్ళి పరిసరాల్లో ఉన్న చెత్త మరియు ప్లాస్టిక్ వస్తువులను ఏరివేశారు మరియు ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్థాలను గ్రామస్థులకు వివరించారు. అనంతరం గ్రామం లోని వివిధ ప్రదే శాలలో బ్లీచింగ్ పొడిని చల్లారు. గ్రామ సానిటరీ విభాగం వారు కళాశాల చైర్మన్ మన్నెం రామి రెడ్డి , డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి, మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె. జయ చంద్ర లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ విభాగం వాలంటీర్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. చక్రీశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో అశ్వమేధ విద్యార్థులు ప్రభంజనం

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులో ఉన్న అశ్వమేధ మెడికల్ అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని, ఆ కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్,గోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ప్రథమ సంవత్స రంలో బైపీసీ విభా గంలో సాయి ప్రీతి 432,కె నియతి 429,తేజశ్రీ 427,రోహిత 426 మరియు 400 పైన 20 మంది సాధించాలని తెలిపారు. అదే విధంగా ఎంపీసీ విభాగంలో సాయి స్నేహ 464,అనూష 463,టీఎస్ చాతుర్య 459,ఏ దివ్య రెడ్డి 459,శ్రీష్టా రామన్ 458 మరియు 400 పైన 30 మంది విద్యార్థులు సాధించాలని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో వర్షా రెడ్డి 988,నిహారిక 988,ఎస్పీ హారిక 987,ఉమేష్ చౌదరి 983,తేజశ్రీ 982,మరియు 900 పైన 52 మంది సాధించాలని తెలిపారు. అదేవిధంగా ఎంపీసీ విభాగంలో అంజిలి రత్న 984,విదీషా 983,నాగ ప్రహర్ష 977,బి హాన్న 974, మరియు 900పైన 28మందిసాధించారనికళాశాలడైరెక్టర్లుఅబ్దుల్ ఇష్రత్,గోవర్ధన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లు, భాస్కర్‌రెడ్డి, సుమతి మరియు అధ్యాపకులు ప్రశంసలు తెలియజేశారు.

ఇంటర్‌లో తిరుపతి యన్.ఆర్.ఐ అకాడమి హవా

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఇంటర్మీడియట్ ఫలితాలలో యన్.ఆర్.ఐ అకాడమి తిరుపతి శాఖ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. సంస్థకు చెందిన జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో యు. నమ్రత 465/470 మార్కులు సాధించి . రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. డి. ప్రణతి 464/470 మార్కులు సాధించి. రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది . కె.వైష్ణవి 463/470 మార్కులు సాధించి. రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచింది . విరంరెడ్డి పావని 461/470 మార్కులు సాధించి. రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానంలో నిలిచింది. యమ్. యోగేష్, యల్. సాహితి 480/470 మార్కులు సాదించి రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానంలో నిలిచారు. కె. నందిని, జి.చంద్ర సి.సుమిత్ర, 459/470 మార్కులు సాదించి రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానంలో నిలిచారు. వి.సాయి రాధిక 456/470 రాష్ట్ర స్థాయిలో ఎనిమిదవ స్థానంలో నిలిచింది. పి. యాస్మిన్ 455/470 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో తొమ్మిదవ స్థానంలో నిలిచింది. కె.వేద శ్రీ 454/470 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో పదవ స్థానంలో నిలిచింది, అదేవిధంగా 100 మంది పైగా విద్యార్థులు 450/470 మార్కులను సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో కె. భవ్య శ్రీ 435/440 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.ఆర్. యశ్వంత్ 430/440 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది.అదేవిధంగా 25 మంది విద్యార్థులు 425/440 మార్కులు సాధించారు .సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎ. వర్షిత 979 / 1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది, బి. శ్రీలిఖితా 974 /1000 మార్కులు సాధించి. రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానంలో నిలిచింది. అదేవిధంగా 100 మంది విద్యార్థులు 950 మార్కులను సాధించారు. ఈ ఫలితాలు సాధించిన విధ్యార్థిని,విద్యార్థులకు శుభాకాంక్షలు,ఫలితాల సాధనలో తోడ్పడిన అద్యాపక,అధ్యాపకేతర బృందానికి మరియు సాహాకారం అందించిన తల్లిదండ్రులకు డైరెక్టర్ మరియు సి.ఇ.ఓ.వై. విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో శశి విద్యార్థులు హవా

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : స్థానిక తనపల్లి లోని శశి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో స్థాపించిన మొదటి సంవత్సరం లోనే అత్యధిక మార్కులతో పాటు ఉత్తమ ఫలితాలను సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఎం.పీ.సీ విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. అభిషేక్ 464, టి.ఎస్.ఎన్. రవితేజ 463, ఐ.యశ్వంత్ కుమార్ 461, జీ.కేశవ చౌదరి 460 మార్కులు సాధించడమే కాకుండా 400 మార్కులకు పైగా 50 శాతం విద్యార్థులు సాధించారని కళాశాల సి.ఈ.ఓ. ఎన్.వి.జి ప్రసాద్, డీన్ డాక్టర్. ఎన్. హరినాథ్ రెడ్డి తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపక బృందాన్ని చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ లక్ష్మీ సుప్రియ, డైరెక్టర్స్ బూరుగుపల్లి కిరణ్ కుమార్, స్వాతి అభినందించారు.

డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఇంటర్‌లో విజయం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: స్థానిక అన్నమ య్య సర్కిల్లో ఉన్న డాక్టర్స్ మెడికల్ అకాడమీ మరియు అమరావతి ఐఐటి కృష్ణారెడ్డి శ్రీ చైతన్య అకాడమీ జూనియర్ కళాశాల విద్యా ర్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విజయం సాధిం చారని ఆ కళాశాల చైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జూనియర్ బైపీసీలో సానియా కణం 440కి 433, బి రోషిత 440కి 432, ఆర్ కౌశిక 440కి 431, ఆర్ వజ్ర 440 కి 431 సాధించారని తెలిపారు అదే విధంగా జూనియర్ ఎంపీసీలో రష్మిక 470 కి 464 సి పవిత్ర 470కి 462 కే మనోజ్ కుమార్ 470 కి 462 సీనియర్ ఇంటర్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు వి వైష్ణవి 1000 కి 988, మృదుల 1000 కి 986 మార్కులు, హేమిక 1000 కి 984 మార్కులు సాధించినట్లు చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు.

శ్రీచైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం ప్రైమరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ప్రైమరీ లో 5వ తరగతి పూర్తి చేసుకుని, 6వ తరగతి హైస్కూల్ కి ప్రమోట్ అయిన విద్యార్థులకు, అలాగే ప్రీ ప్రైమరీ లో యూకేజీ పూర్తి చేసుకుని, 1వ తరగతి ప్రైమరీకి ప్రమోట్ అయిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు జోన్ శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం ఎస్. శ్రీకాంత్, సునంద విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కూడా ప్రైమరీ దశలో క్రమశిక్షణ, విద్యలో బేసిక్స్ బాగా నేర్చుకోవాలన్నారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్, ఆర్ఐ కోట శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య దశలో విద్యార్థులు విద్యని సులభ పద్ధతులలో ఆక్టివిటీస్ బేస్డ్ లో నేర్చుకోవడానికి శ్రీ చైతన్య పాఠశాల ఒక గొప్ప వేదిక అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రమోటింగ్ సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ లు శ్రీహరి బాబు,హరిబ్రహ్మ యాదవ్, ప్రైమరీ ఇంఛార్జి అఫ్సర్, ప్రీ ప్రైమరీ ఇంఛార్జి కిరణ్మయి లు పాల్గొన్నారు.

ఇంటర్ లో చరిష్మా విశేష ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలుకు చెందిన మోహన్ రాజ్ కుమార్తె దాకా చరిష్మా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించింది. గణితం, భౌతిక శాస్త్రంలో వందశాతం మార్కులు సాధించింది. ఈ బాలిక తిరుపతిలోని శ్రీచైతన్య కళాశాలలో చదువుతోంది. ఇంటర్ లో విశేష ప్రతిభ కనబరచిన చరిష్మాను పలువురు అభినందించారు.